# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 13 సెప్టెంబర్ 2023


## వైకాపా ప్రభుత్వంలో అన్నివర్గాలకు ప్రభుత్వ పథకాలు



పులివెందుల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వంలో అన్నివర్గాలకు ప్రభు త్వ పథకాలు దక్కుతున్నాయని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. తొండూరు మండలంలోని 22 గ్రామాల ప్రజలతో మంగళ వారం తొండూరు టీటీడీ కల్యాణ మండపంలో తొండూరు మండల ఇన్‌ఛార్జి వైఎస్ మదన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహిం చారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తొండూరు, మల్లేల, ఇనగలూరు, సైదాపురం గ్రామాల ప్రజలు తమ భూములు, ఇళ్లను రోడ్డు విస్తరణలో కోల్పోతున్నామని, తగిన నష్టపరిహారం ఇవ్వాలని ఎంపీని కోరారు. ఇందుకు స్పం దించిన ఎంపీ ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి తగు న్యాయం చేస్తామని తెలిపారు. వైఎస్ఆర్ గృహ నిర్మాణాలు, పెన్షన్లు, డ్వాక్రా మహిళల రుణమాఫీ పథకాలు ఇంకా అందని వారు సమస్య లను అర్జీల రూపంలో ఎంపీకి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లా డుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యమంత్రి ధ్యేయం అన్నారు. కార్యక్రమంలో తొండూరు మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## 62 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

బద్వేల్ సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

పట్టణంలోని రూపం పేట వీధిలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని విజన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాబడిన సమాచారం మేరకు విజిలెన్స్ సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ దాడులు చేపట్టారు. అక్రమంగా నిలవంచిన 6, 300 కేజీల రేషన్ బియ్యం పట్టుకొని, నిలువ ఉంచిన వారిపై ఆరా తీయగా పవన్ కళ్యాణ్ అనే వ్యక్తి పేరు బయటికి వచ్చింది. అధికారులు పూర్వపురాలను పరిశీలించి పవన్ కళ్యాణ్ తన వ్యక్తిపై చర్యకు రాగం సిద్ధం చేశారు. 63 క్వింటాల రేషన్ బియ్యం నిల్వ ఉంచిన అసలు సూతదారులపై విచారణ చేస్తున్నారు. డిప్యూటీ తాసిల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## జగన్ ప్రభుత్వంలో ముస్లిమ్ మైనార్టీలకు పెద్దపీట

### డిప్యూటీ సీఎం, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్ బాష





కడప సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ముస్లిం మైనార్టీలు వినియోగించుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష అన్నారు. మంగళవారం స్థానిక రవీంద్ర నగర్ లోని ఏపీ ఉర్దూ అకాడమీ సెంటర్ నందు డొమెస్టిక్ డాటా ఎంట్రీ 90 రోజుల కోర్సు బ్యాచ్‌ను అంజాద్ భాష చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజాద్ భాష మాట్లాడుతూ కడప పట్టణంలోని రవీంద్ర నగర్ ఉన్న ఏపీ ఉర్దూ అకాడమీ నందు కంప్యూటర్ ట్రైనింగ్ బ్యాచ్( డొమెస్టిక్ డాటా ఎంట్రీ 90 రోజుల కోర్స్) ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేయడం జరిగిందని ముస్లిం మైనార్టీలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలుసుకొని ముందుకెళ్లాలని అన్నారు. ఈ డొమెస్టిక్ డాటా ఎంట్రీ 90 రోజుల కోర్సు కు 10వ తరగతి పాస్ అయి 40 సంవత్సరాల లోపు ఉన్న యువతి యువకులు అర్హులని, మైనార్టీ విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఇతరులు ఎవరైనా ఉర్దూ భాష పై ఇష్టపడి నేర్చుకునేందుకు ఔత్సాహికత చూపుతారో వారికి కూడా అడ్మిషన్లు ఉంటాయని అన్నారు. ఈ 90 రోజుల కోర్సు అనంతరం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం 40 మంది అభ్యర్థులు అడ్మిషన్లు చేసుకున్న తర్వాత రోజుల కోర్సు బ్యాచ్ను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ సెంటర్ నందు రోజుకు రెండు బ్యాచ్ లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. స్థానికంగా ఉన్న మైనార్టీ యువతీ యువకులు పదవ తరగతి పాస్ అయి ఉపాధి కోరుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు తయారీ కంపెనీలో మంచి ఉపాధి అవకాశాలు వాటిలో ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇక్కడ ఉన్న అధ్యాపకులు కూడా బాగా పని చేసి విద్యార్థులకు మంచి తన చేసి మంచి భవిష్యత్తును కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రెడ్డి ప్రసాద్ విరాళంగా 10 కుర్చీలను అందించారు. అలాగే డివిజన్ ఇంచార్జ్ మురాద్ ఈ ఏపీ ఉర్దూ అకాడమీ కేంద్రానికి రెండు కంప్యూటర్లు ఇచ్చేందుకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజద్ భాష తోపాటు ఏపీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ అయూబ్ హుస్సేన్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఇమ్రాన్, స్థానిక కార్పొరేటర్ రెడ్డి ప్రసాద్, డివిజన్ ఇంచార్జ్ మురాద్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంతృప్త స్థాయిలో అందుతున్న సంక్షేమ పథకాలు

### ముఖ్యమంత్రి ముఖ్య కార్యనిర్వాహకులు డాక్టర్ సమీర్‌శర్మ





కడప సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ప్రజలకు సంతృప్త స్థాయిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య కార్యనిర్వహకులు డా. సమీర్ శర్మ అభిప్రాయ పడ్డారు. మంగళవారం ముఖ్యమంత్రి ముఖ్య కార్యనిర్వాహకులు డా. సమీర్ శర్మ ఒక్కరోజు జిల్లా పర్యటనలో భాగంగా వేముల మండలంలోని వేల్పుల లోని సచివాలయ కాంప్లెక్స్ సముదాయాలను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, ట్రైనీ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌లు ఉన్నారు. వేల్పుల సచివాలయ కాంప్లెక్స్ పరిధిలోని వైయస్సార్ డిజిటల్ లైబ్రరీ, డాక్టర్ వైయస్సార్ రైతు భరోసా కేంద్రం,పోస్ట్ ఆఫీస్, గ్రామ సచివాలయం, ప్రాథమిక వ్యవసాయ సహకారం పరపతి సంఘం, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ భవనాలను సమీర్ శర్మ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు ఆయనకు విలేజ్ సెక్రటేరియట్ కాంప్లెక్స్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు ,ఇతర సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతోందని తెలిపారు.వేల్పుల గ్రామంలో ఏర్పాటు చేసిన సచివాలయ కాంప్లెక్స్ ద్వారా ఒకే ప్రాంగణంలో అన్ని ప్రభుత్వ సంక్షేమ భవనాలు అందుబాటులో ఉండడంతో ప్రజలకు అన్ని రకాల సేవలు ఒకే చోట లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో పాడ ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి,డ్వామా పిడి యదు భూషణ్ రెడ్డి, సర్వ శిక్ష అభియాన్ ప్రభాకర్ రెడ్డి, డీఈఓ రాఘవ రెడ్డి, డిపిఓ ప్రభాకర్ రెడ్డి, జెడ్పి సిఈఓ సుధాకర్ రెడ్డి, పులివెందుల ఆర్డిఓ వెంకటేశం, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఉష, వైఎస్సార్సిపి నాయకులు రాము, రెవెన్యూ అధికారులు, సచివాలయ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా వెరిఫికేషన్ క్షుణ్ణంగా చేయండి

### వీడియో కాన్ఫరెన్సు ద్వారా కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశం

కడప సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



ప్రత్యేక ఓటర్ జాబితా 2024 సంక్షిప్త సవరణకు సంబంధించి.. హౌస్ టు హౌస్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం విజయవాడలోని ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి "ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024" కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి.. కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్, వి.విజయ్ రామరాజు తోపాటు.. డిఆర్వో గంగాధర గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈవో ముఖేష్ మీనా.. 'రీ వెరిఫికేషన్ ఆఫ్ ఎలక్టర్స్, ఫామ్ 6,7,8 స్వీకరణ, పరిష్కారం, హౌస్ టు హౌస్ సర్వే, డూప్లికేట్, షిఫ్టెడ్, డెత్ ఎలెక్టోరల్స్, జంక్ క్యారెక్టర్, 10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న హౌసెస్, రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్, మొదటి, రెండవ, మూడవ దశ లో ఎపిక్ కార్డ్స్ జనరేషన్, ప్రింటింగ్, పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లాల వారీగా కలెక్టర్లతో సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని.. రాష్ట్ర ఎన్నికల అధికారికి తెలిపారు. డబుల్, షిఫ్టెడ్, డెత్ ఓట్ల తొలగింపునకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతోందని ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. జిల్లాలో పోలింగ్ స్టేషన్ల వారీగా తొలగించిన డబుల్ ఓట్లను మరొకసారి తనిఖీ చేయాలని, మూడు పార్మట్‌లలో ఎలా తొలగించారో ఒకవేళ అసలైన ఓట్లు తొలగించి ఉంటే, ఎక్కడ తప్పు జరిగిందో తనిఖీ చేయాలని నియోజకవర్గ ఈఆర్వోలు, తహసీల్దార్లను ఆదేశించినట్లు తెలిపారు.


## బంగారు దుకాణంలో భారీ చోరీ

- ఇరువురు దొంగలు అరెస్ట్
- పరారీలో మరో ఇరువురు
- 808 గ్రాములు బంగారు, స్కూటరు స్వాధీనం



కడప క్రైం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

కడప నగరం అమ్మవారిశాల వెనక ఉన్న బంగారు దుకాణంలో దొంగతనానికి పాల్పడిన కేసులో ఇరువురు దొంగలను ఏటూ నగర్ వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుంచి 808 గ్రాములు బంగారు నగలు, స్కూటరును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పోలీసు పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో కడప డీఎస్పీ షరీఫ్, కడప టుటౌన్ సీఐతో కలిసి ఎస్పీ విలేకరుల సమావేశం నిర్వహించారు. కడపకు చెందిన షేక్ ఖాజం మహమ్మద్ అలీ అమ్మవారిశాల వెనక బంగారు తయారుచేసే అంగడి నిర్వహిస్తున్నాడు. అతని వద్ద నిస్సార్ అహ్మద్ పని చేస్తున్నాడు. ఇతని కుమారుడు ఖలీద్ అహ్మద్ జల్సాలకు అలవాటుపడినట్లు తెలిపారు. బంగారు అంగడి తాళాలు తన తండ్రికి తెలియకుండా తీసుకెళ్లి స్నేమితులైన షేక్ మొహమ్మద్, ఫైరోజ్, పఠాన్ పహద్ ఖాన్, సయ్యద్ నూర్ అహ్మద్‌తో కలిసి ఈనెల 3వ తేదీ అర్ధరాత్రి బంగారు అంగడికి వెళ్లి తాళం తీసి బంగారు నగలు తీసుకొని మళ్లీ తాళాలు వేసి వెళ్లి పోయారు. షేక్ ఖలీద్ అనుమానం రాకుండా తండ్రి వద్ద తాళాలు ఉంచాడు. మరుసటి రోజు అంగడికి వచ్చిన యజమాని పరిశీలించి అంగడిలో బంగారు ఉన్న బీరువా కనిపించకపోవడంతో టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మొత్తం 847.450 గ్రాములు బంగారు చోరీకి గురైనట్లు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కడప డీఎస్పీ షరీఫ్ ఆధ్వర్యంలో టుటౌన్ సీఐ సయ్యద్ హాసం, ఎస్సైలు జయరాములు, సంజీవ్‌రాయుడు సిబ్బందితో నిఘా ఉంచామన్నారు.



దొంగలించిన బీరువాను ఏటూ నగర్‌కు తీసుకెళ్లి అక్కడ బీరువాను పగలగొట్టారు. అందులో నగదు లేకపోవడం బంగారు నగలు ఉన్నాయి. బంగారు ఇప్పుడు అమ్మితే అనుమానం వస్తుందని కొద్ది రోజుల తరువాత బంగారాన్ని అమ్ము కోవాలనుకున్నారని తెలిఎపారు. నలుగురు నాలుగు గాజులు తీసుకొని బీరువాను కంప చెట్ల వద్ద దాచిపెట్టి పారిపోయారు. దొంగలించిన బంగారుతో పారిపోతు న్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బంది ఇవురురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్టు అయిన వారిలో కడప ఎస్‌బీఐ కాలనీలోని అలీనగర్‌కు చెందిన షేక్ మొహమ్మద్ ఫైరోజ్, కడప మరాఠీ వీధికి చెందిన షేక్ ఖలీద్ మహ్మద్ ఉండగా రవీంద్రనగర్‌కు చెందిన పఠాన్ వహాద్ ఖాన్, అదే ప్రాంతానికి చెందిన సయ్యద్ నూర్ అహ్మదలు పరారీలో ఉన్నారని త్వరలో వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు. నిందితులను అరెస్టు చేయడంలో కృషి చేసిన సిబ్బందిని ఎస్పీ అభినందించి నగదు రివార్డు అందజేశారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచి సీఐఅశోక్‌రెడ్డి, ఎస్సైలు జయరాములు, సంజీవరాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## మదనపల్లెలో ముంచుకొస్తున్న నీటిఎద్దడి

### ఐదు రోజులకు ఒక్కసారి నీటిసరఫరా

### ప్రైవేటు ట్యాంకర్లను ఆశ్రయిస్తున్న ప్రజలు



మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మదనపల్లెలో మంచినీటి కొరత తీవ్రంగా ఉంటోంది. జిల్లాలోనే సెలక్షన్‌గ్రేడ్ మున్సిపాలిటిగా ఉంటున్న మదనపల్లెలో నీటి ఎద్దడి తీవ్రం కావడంతో పట్టణ ప్రజలు ప్రైవేటు ట్యాంకర్లను ఆశ్రయించి బిందె రూ.3లతో కొనుగోలు చేసుకొంటున్నారు. మున్సిపాలిటి వారు వార్డుల్లో ఐదురోజులకొక్క పర్యాయం నీటిసరఫరా చేస్తుండడంతో ప్రజలు నీటితో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లో వారానికి ఒక్కసారి నీటిని సరఫరా చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. గత ఏడాదిగా వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో భూగర్భజలాలు అడుగంటి పోవడంతో బోర్లలో నీటి శాతం తగ్గడం వల్లే నీటి ఎద్దడి నెలకొందని అధికారులు చెబుతున్నారు. గత నాలుగేళ్ళ క్రితం నెలకొన్న నీటి ఎద్దడి మళ్ళీ పట్టణంలో పునరావృతం అవుతోందని ప్రజలు చెబు తున్నారు. సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకులు కూడా నీరులేక బావురమం టున్నాయి. నీటి ఎద్దడి ఇదే విధంగా నెలకొంటే ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందటూ పలువురు చెబు తున్నారు. పట్టణ శివారు ప్రాంతాలుగా ఉన్న అనపగట్టు, మంజునాథ్ కాలనీ, చంద్రాకాలనీ, మంజునాథ్‌కాలనీ, రామారావుకాలనీ, నక్కల దిన్నె, ఒడ్డిపల్లె, నీరుగట్టువారిపల్లె ప్రాంతాలతో పాటు పలు వార్డుల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. ఇటీవల ఈ వార్డు ప్రజలు మున్సిపల్ స్పందనాలో కూడా నీటి ఎద్దడిపై విన్నవించుకోవడం జరిగింది. మున్సిపల్ అధికారులు ముందస్తుగా నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## జగనన్న ప్రభుత్వంపై దృష్ప్రచారాలను తిప్పికొట్టండి

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని సంక్షేమ, అభివృద్ధి తదితర పథకాల్లో ముందుకెళుతుంటే ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు కోణాల్లో దుష్ప్రచారానికి నాంది పలుకుతున్నారని, దీనిపై సోషల్‌మీడియా ప్రతినిధులు వేగవంతంగా తిప్పి కొట్టాలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో సోషల్‌మీడియా ప్రతినిధుల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. భవిష్యత్తులో వైసిపి ప్రభుత్వం అన్నిరంగాల్లో ముందుకెళుతున్న సందర్భంలో ప్రతిపక్షపార్టీ నాయకులు, మీడియా ప్రతినిధులు దుష్టపన్నాగంతో పనిచేస్తున్నారని, దీనిపై వైసిపి సోషల్‌మీడియా ప్రతినిధులు తిప్పికొట్టాలనే ఉద్దేశ్యంతో కృషి చేయాలని అన్నారు. అనంతరం రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న సోషల్‌మీడియా ప్రతినిధులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, అన్నమయ్యజిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, దార్ల చంద్రశేఖర్, ఉప ్వరపల్లె సర్పంచ్ ఆనాల కవితా చెంగల్‌రెడ్డి, వైసిపి నేతలు రమణారెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, పట్టాభిరెడ్డి, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస గ్రామాలకు తరలించారు

### పరిహారం ఎక్కడ..

- చర్చలు సమావేశాలతోనే కాలయాపన
- అందని ద్రాక్షల గ్రామాల తరలింపు నష్టపరిహారం
- ఎదురుచూసి విసిగిపోతున్న 4 గ్రామాల ప్రజలు

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ సంస్థ ఆధ్వర్యంలో కూత వేటు దూరంలో ఉన్న ఆ నాలుగు గ్రామాలు కాసుపల్లి దళిత గ్రామాలకు సంబంధించిన గ్రామాలను పునరావాసాలకు తరలించారు. పరిహారం ఎపుడు ఇస్తారంటూ అంటూ గ్రామస్థులు ఆందోళన చెందుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గత 5 సంవత్సరాలుగా రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తు చర్చలు, సమావేశాలకే పరిమితం అవుతోంది తప్ప పని జరగడం లేదని ఆ గ్రామాల ప్రజలు ఎదురు చూసి విసిగి వేశారిపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర సీఎం జగన్ మోహన్ రెడ్డి మంగంపేట కాపుపల్లి గ్రామాల వైపు కనికరించి గ్రామస్థులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం ఇప్పించి సురక్షిత ప్రాంతాలకు తరలించి న్యాయం చేయాలని కోరుతున్నారు. లేని పక్షంలో ఏపీఎండీసీ ఎదుట నిరాహారదీక్షలు చేస్తామని గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

– ఏఎస్పై మధుసూదనాచారి



కలికిరి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

వాహనదారులు మద్యం సేవించి వాహనాలు వేగంగా నడిపితే చర్యలు తప్పవని కలికిరి ఏఎస్పై మధుసూదనాచారి వాహనదారులను హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం కలికిరిలో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన రికార్డులను, లైసెన్సులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులు సక్రమంగా లేని వాటికి జరిమానా విధించారు. ద్విచక్ర వాహనాల వారు 40 కి.మీ వేగంగా ఎక్కువ నడపకూడదని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుళ్లు మనోహర్, రఫీ, కానిస్టేబుళ్లు మునిరత్నం, రాజా, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 13, 14 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు

– ఎంఈవో త్యాగరాజు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో ఈనెల 13, 14 తేదీల్లో మండల స్థాయి అండర్–14, 17 బాల, బాలికలకు క్రీడా పోటీలు తంబళ్లపల్లె హైస్కూలు గ్రౌండ్‌లో జరుగుతాయని ఎంఈవో త్యాగరాజు, ఎంఈవో–2 సుబ్బరాయుడు విలేకరులకు తెలిపారు. ఈ స్కూలు గేమ్స్ ఫెడరేషన్‌లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, టెన్నీకాయిట్, బ్యాడ్మింటన్, త్రోబాల్, యోగా, బాల్‌బ్యాడ్మింటన్, బాల బాలికలకు జరుగుతాయన్నారు. ఈనెల 16వ తేదీన కన్నెమడుగు హైస్కూలు మైదానంలో అండర్–17, 14 క్రీడాకారులకు అథ్లెటిక్స్ జరుగుతాయన్నారు. మండలంలోని హైస్కూలు విద్యార్థులు పాల్గొనాలని ఎంఈవో త్యాగరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె, కన్నెమడుగు హైస్కూళ్ల హెచ్‌ఎంలు శ్రీనివాసులు, మధనమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండలో శ్రావణ మాస ఉత్సవం

తంబళ్లపల్లె, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండలో సోమవారం రాత్రి శ్రావణమాసం చివరి సోమవారం భక్తులు ఉత్సవం జరుపుకున్నారు. మహా శివునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి ఆలయం ఎదుట నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు కోలాటాలు, చెక్కభజనలు నిర్వహించి భక్తులకు ఆహ్లాదపరిచారు. అదే విధంగా రాత్రి జాగరణతో భక్తులు శివనామ సంకీర్తన ఆలకించారు. వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలు సౌభాగ్య సుఖ సతోషాలతో జీవించాలని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఆలయ రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట, అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, కళాకారులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

– సర్పంచ్ నీలూ మైనుద్దీన్

తంబళ్లపల్లె, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో డ్రైనేజీ సమస్యపై దశాబ్దాలుగా గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారని ఆయన సహకారంతో సుమారు రూ.50లక్షలతో డ్రైనేజీ పనులు చేపట్టనున్నట్లు సర్పంచ్ నీలూ మైనుద్దీన్ తెలిపారు. బుధవారం పల్లెబాట కార్యక్రమంలో భాగంగా డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. డ్రైనేజీ కాలువలు నిర్మించి భవిష్యత్తులో మురుగునీటి సమస్య లేకుండా పరిష్కారానికి సహకరించిన ఎమ్మెల్యేకి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

## సన్నజాజి...గుండుమల్లెలు భలే సువాసన

పూలతోటల్లో రైతుల బిజి



రామసముద్రం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

సన్న జాజి మల్లెలు పూసే సీజన్ వచ్చేసింది. రైతులు తోట పనులలో బిజి అయ్యారు. పూల సీజన్ మొదలు అయిందంటే కూలీలకు దాదాపు ఎనిమిది నెలలు ఉపాది లభించినట్లే. పిటిఎం పరిసరాలలో సన్నమల్లెసాగును విస్తారంగా పండిస్తారు. సన్నమల్లెల సీజన్ ఫిబ్రవరి నెల ఆఖరు నుంచి అక్టోబరు, నవంబరు నెలలు వరకు పూల సీజన్ సాగుతుంది. దీంతో కూలీలకు ఎనిమిది నెలల పాటు ఉపాది లభిస్తోంది. రామసముద్రం పరిసర ప్రాంతాలలోనే కాక పలు గ్రామాల్లో కూడా పూల సాగును విస్తారంగా పండిస్తారు. పూలసాగులో కుప్పంకు ప్రాదాన్యత సంతరించుకొంది. తరువాత స్థానం రామసముద్రం మండలం లో పూల తోటలపై రైతులు ఎక్కువ మక్కువ చూపుతారు. సన్నమల్లెల తోటలతో పాటు కనకాంబరం, బంతి పూలు, చామంతి, కాగడాలు, రోజాలు, లిల్లీతోటలను పండిస్తారు.వీటిని మదనపల్లి, బెంగుళూరు, కడప, ప్రొద్దుటూరు, మద్రాసు, నెల్లూరు, కావలి, విజయవాడ, హైదరాబాదు, రాజమండ్రి తదితర పెద్దపెద్ద పట్టణాలకు ఎగుమతి చేస్తారు.

## 15న జగనన్నకు చెబుదాం కార్యక్రమం

కేవి.పల్లె, సెప్టెంబరు 12 ప్రభాతవార్తః

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 15 జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఉపేంద్రరెడి తెలిపారు. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హాజరవుతాయని ఆయన తెలిపారు. మండలంలోని రైతులు ప్రజా ప్రతినిధులు, అధికారులు,జిల్లా ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు సచివాలయ సిబ్బంది, పంచయాతీ సర్పంచిలు హాజరు కావలెనని కోరారు.

## నేడు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

పీలేరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్తః

పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను 9.30గంటలకు మదనపల్లె రోడ్డులోని వినాయకస్వామి ఆలయం వద్ద కేకు కటింగ్ కార్యక్రమం పీలేరు మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించబడును, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మాజీ శాసన సభ్యులు జీవి.శ్రీనాధరెడ్డి, యువ నాయకులు జీవి.రాకేష్‌రెడ్డిలు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ, ఎంపీపీలు, సర్పంచిలు, మార్కెట్ కమిటీ ఛైర్మన్, డైరెక్టర్లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, వార్డుమెంబర్లు, మన నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## చంద్రబాబు అరెస్టుపై వాటర్‌ట్యాంక్ ఎక్కిన మహిళలు

సిఎం డౌన్‌డౌన్ అంటూ మహిళలు నినాదాలు



మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ మహిళలు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసనలు వ్యక్తం చేశారు. మంగళవారం వారపుసంతలోని వాటర్ ట్యాంకుపైకి ఎక్కి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి మహిళా నాయకురాళ్ళు నాగమణి, హసీనా, రెడ్డిబాలు మాట్లాడుతూ చంద్రబాబునాయుడును రాజకీయ కక్ష కారణంగానే అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. చంద్రబాబునాయుడుకు వెంటనే బెయిల్ మంజూరు చేసి రక్షణ కల్పించాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. వాటర్‌ట్యాంకు ఎక్కిన మహిళలను పోలీసులు రంగ ప్రవేశం చేసి కిందకు దింపారు. కొద్దిసేపు వాటర్ ట్యాంకు వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. వారపుసంత కావడంతో వాటర్‌ట్యాంకు వద్ద పెద్దఎత్తున మహిళలతో పాటు ప్రజలు గుమికూడారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యేచే ఉలవులు పంపిణీ కార్యక్రమం

మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలంలోని బొమ్మనచెర్వు ఆర్‌బికె కేంద్రం నందు రైతులకు 80శాతం సబ్సిడీతో ఉలవుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని వ్యవసాయ అధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషాచే రైతులకు ఉలవుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. మదనపల్లె రూరల్ మండలం కార్యక్రమం తరువాత రామసముద్రంలో 11.30గంటలకు, నిమ్మనపల్లెలో 3గంటలకు రైతులకు ఉలవుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.

## అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవు



రామసముద్రం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అవినితికి పాల్పడినట్లు స్పష్టమైన ఆదారాలు ఉన్నాయి కనుకనే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారని మండల వైసిపి నాయకులు అన్నారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ అవినీతికి పాల్పడితే చట్టం ఎవరిని వదలదని చట్టం తనపని తాను చేసుకుపోతుందన్నారు. చంద్రబాబు చేసిన స్కామ్‌లో స్కిల్ డెవలప్‌మెంటు స్కామ్ చాలా చిన్నదని ఇలాంటివి చాలా ఉన్నాయన్నారు. చంద్రబాబును జైలుకు పంపింది ప్రభుత్వ జోక్యం చేదని కోర్టుని గమనించాలని ప్రజలకు తెలిపారు. సమావేశంలో మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు, ఎంపిపి కుసుమకుమారి, కేశవరెడ్డి, కొండూరు క్రిష్ణారెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, నందరెడ్డి, సుబ్బారెడ్డి, కొమ్ము నారాయణస్వామి, శివలు పాల్గొన్నారు.

## పీల్ట్ అసిస్టెంట్ మృతి

రామసముద్రం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



మండలంలోని కురిజల పంచాయితీ దొడ్డిపల్లె గ్రామానికి చెందిన విశ్వనాథ్(45) పీల్ అస్టింట్‌గా పనిచేసేవాడు. మంగళవారం మృతి చెందాడు. ఈయన కొంతకాలంగా ఆనారోగ్యంతో భాదపడుతూ పలు ఆస్పురతిల్లో చికిత్సలు పొందారు. ఆరోగ్యపరిస్తితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. ఈయన మృతికి మండల నాయకులు, గ్రామస్థులు, సహచర ఉద్యోగులు సంతాపం తెలిపారు.

## విద్యార్థులు కేరియర్‌పై అవగాహన పెంచుకోవాలి

కురబలకోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:



ఇంజనీరింగ్ విద్యార్థులు కెరియర్ గైడెన్స్‌పై అవగాహన పెంచుకోవాలని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి.రమణారెడ్డి అన్నారు. మంగళవారం విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ బిటెక్ విద్యార్థులకు హెచ్‌సిఎల్ కంపెని ప్రతినిధి ప్రత్యూష్య గైడెన్స్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పలు రకాల స్కిల్స్, ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ఉద్యోగ అవకాశాలకు కమ్యూనికేషన్స్ ఏ విధంగా తోడ్పాటు అందిస్తోందని ఆమె వివరించారు. విద్యార్థులు అవగాహన పెంచుకుంటే ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని తెలిపారు.ప్లేస్‌మెంటుఆఫీసర్‌కేదార్‌గౌరవ్,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లెబాటలో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం



కురబలకోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

కురబలకోట మండలంలో మంగళవారం నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను మండల ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. కురబలకోట గ్రామ పంచాయితీ పరిధిలోని బైసానివారిపల్లె, అరవిందపురం, కామూరివారిపల్లె, కొత్తపల్లె, మద్దిరెడ్డిగారిపల్లె, జంగావారిపల్లెల్లో ఇంటింటికి తిరిగి సమస్యలను పరిష్కారం కోసం చొరవ చూపారు. రాయచోటి రోడ్డు నుండి సింగన్నగారిపల్లె వరకు రూ.83లక్షలతో వేసిన బిటిరోడ్డు, ఎర్రబల్లి నుంచి మద్దిరెడ్డిగారిపల్లెకు వేసిన సిసిరోడ్లు రూ.1.15కోట్లతో, రాయచోటి రోడ్డు నుంచి అరవిందపురం, కొత్తపల్లెవరకు రూ.85లక్షలతో వేసిన బిటిరోడ్డు, రాయచోటి రోడ్డునుంచి బైసానివారిపల్లెకు రూ.1.65లక్షలతో వేసిన బిటిరోడ్లను ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ చుక్కాసుజాత, ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, కనసానివారిపల్లె సర్పంచ్ ఆర్‌కె.క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, వివిధశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ సెక్రటరీ శేషగిరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి



మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

ఆరోగ్యం పట్ల ఇంజనీరింగ్ విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని పట్టణంలోని ఉషామల్టి స్పెషాలిటి ఆసుపత్రి వైద్యాధికారి ఎం.ఆశానీరజ తెలిపారు. మంగళవారం పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో హైజిన్ అండ్ సెల్ఫ్‌కేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ప్రత్యేక సమయంలో పాటించాల్సిన విషయాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, హెచ్‌ఓడిలు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



పార్లమెంటు సభ్యులు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ పీవీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు వైఎస్ఆర్‌సీపీ కువైట్ కమిటీ ఆధ్వర్యాన షాబ్ పార్కు ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ కువైట్ కమిటీ నాయకులు నాయని మహేశ్వర్‌రెడ్డి, ముమ్మడి వెంకట సుబ్బారెడ్డి, మన్నూరు చంద్రశేఖరరెడ్డి, రెడ్డి సంఘం మాజీ అధ్యక్షులు వీపీ రామచంద్రారెడ్డి, మర్రి కల్యాణ్, అబ్దుల్ గఫార్, పులపుత్తూరు సురేష్‌రెడ్డి, జగన్ సైన్యం షేక్ బాషా లక్ష్మీ ప్రసాద్, పెరుగు సుధాకర్, ఆకుల ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్, సుబ్బు, హరిప్రసాద్, షాహుసేన్, అన్నాజీ, సుబ్బారావు, వాసుదేవరెడ్డి, సురేష్‌రెడ్డి, శివ శంకర్‌రెడ్డి, సాయికుమార్‌రెడ్డి, నరసారెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, రెడ్డయ్యరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రామ్ సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

## హిందూపురం పార్లమెంటు ఇన్‌ఛార్జిగా బాలకృష్ణ యాదవ్

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



ఇటీవల బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా బాలకృష్ణ యాదవ్‌ను నియమించడం తెలిసిన విషయమే. మళ్లీ హిందూపురం పార్లమెంటు ఇన్‌ఛార్జిగా బాలకృష్ణ యాదవ్ అదనపు బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఇన్‌ఛార్జిల నియామకాన్ని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ప్రకటించారు. బాలకృష్ణ యాదవ్‌ను హిందూపురం పార్లమెంటు నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా నియమించారు. అనంతపురం వాసి దుద్దేకుంట వెంకటేశ్వరరెడ్డిని కడప పార్లమెంటు ఇన్‌ఛార్జిగా నియమించడం జరిగింది. ఈ ఇన్‌ఛార్జిల నియామకం పట్ల బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## నియంత సీఎం జగన్‌పై పోరాడేందుకు నడుం బిగించాలి

– చంద్రబాబు అరెస్టుపై అత్యవసర సమావేశంలో బత్యాల




కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

చంద్రబాబుకు తోడుగా ఒక నియంత సీఎం జగన్‌పై పోరాటానికి మేము సైతం సిద్ధమంటూ తెదేపా నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని మాజీ ఎమ్మెల్సీ తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చంగల్‌రాయుడు టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై మంగళవారం కడప నగరంలోని కింగ్స్ ప్యాలెస్‌లో ఉమ్మడి కడప జిల్లాలోని టీడీపీ ముఖ్య నేతలతో జరిగిన అత్యవసర సమావేశానికి రాజంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు రాష్ట్ర కమిటీలలోని సభ్యులు, అనుబంధ కమిటీల అధ్యక్షులతో కలిసి పాల్గొన్నారు. బత్యాల మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ఉద్దేశపూర్వకంగా చేసిందని వివరించారు. సమావేశంలో టీడీపీ కుటుంబ సభ్యులందరికీ బుధవారం నుంచి జరిగే కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు రాష్ట్ర కమిటీలలోని సభ్యులు, అనుబంధ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

## జెడ్‌హెచ్‌డీసీ భూములపైన ప్రక్షాళన చేపట్టండి

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



ఓబులవారిపల్లె, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు రెవెన్యూ పొలంలో ఉన్న జెడ్‌హెచ్‌డీసీ భూములపైన ప్రక్షాళన చేపట్టి 1971లో మొదటి విడత పంపిణీ జరిగినా అప్పుడు ఇచ్చిన పట్టాలను గుర్తించి 2005లో భూ పంపిణీ జరిగినప్పుడు అర్హత కలిగి పట్టా ఉన్న వారికి నిరుపేదలైన వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ పుల్లారెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ కొత్తలూరు సాయి కిశోర్‌రెడ్డిలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జెడ్‌హెచ్‌డీసీ భూముల పైన ప్రక్షాళన చేపట్టి అర్హులైన నిరుపేదలకు భూములు పంపిణీ చేయించాలన్నారు. మండలంలో 8వ విడతత భూ పంపిణీ కార్యక్రమానికి భూములను గుర్తించి పంచాయతీ వారీగా జాబితాను తయారు చేసి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పీర్‌మున్నీ, ఉప ఎంపీపీ గౌరీ శంకర్, రాజు, గంగరాజు, కృష్ణారెడ్డి, శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజు ప్రేమ్‌కుమార్, సురేంద్ర, వంతెన సుధాకర్ రెడ్డి, దుర్గారెడ్డి, సుకుమార్, సర్వేయర్లు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల చీరలు పంపిణీ చేసిన వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి



రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని నిరుపేద మహిళలకు దాదాపు 2 లక్షల రూపాయల నగదుతో చీరలను పంపిణీ చేశారు. ప్రతియేటా మిథున్‌రెడ్డి జన్మదినాన్ని పురష్కరించుకుని చీరలను పంపిణీ చేశామని అన్నారు. భవిష్యత్తులో ఎంపి జన్మదినాన్ని వైభవంగా నిర్వహిస్తామన్నారు.

## రాష్ట్రషంలో జనరంజక పాలన

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు జరుగుతున్నాయని వైఎస్ఆర్‌సీపీ యూత్ కన్వీనర్ వీరబల్లి సునీల్‌రెడ్డి అన్నారు. నిరంతరం ప్రజల్లోనే ఉంటూ సమస్యలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిష్కరిస్తున్నారని కొనియాడారు. మంగళవారం కడపలోని కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం వంటి చారిత్రాత్మక నిర్మాణ నిర్ణయాలు జగన్ ప్రభుత్వం తీసుకుందని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. సంక్షేమంతో పాటుగా రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. తన నియోజకవర్గంలో ప్రతి కార్యక్రమాలకు హాజరవుతున్నారని తెలిపారు. ప్రజలతో మమేకమవుతున్నారని కొనియాడారు. మాజీ సీఎం చంద్రబాబు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజలను తనకు అనుకూలంగా మలుచుకున్నారని విమర్శించారు. చివరకు న్యాయమే గెలిచిందని చంద్రబాబు అరెస్ట్ తరువాత ప్రజలకు తెలిసిందన్నారు. నారా లోకేష్ యువగళం పేరుతో ప్రజలకు తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని ప్రజలు వారు చెప్పే మాటలు నమ్మరన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ఏపీ ఎన్జీవో నేతలు



కడప కార్పొరేషన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

కడప జిల్లా నూతన బాధ్యతలు స్వీకరించిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సిద్ధార్థ కౌశల్‌ను మంగళవారం ఏపీ ఎన్జీవో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏపీఎన్జీవో అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవి కుమార్, జిల్లా నాయకులు నివాసులు, నిత్యపూజయ్య, సిటీ నాయకులు చిన్నయ్య, సైలేశ్వరరెడ్డి, పద్మనాభం, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, దేవేంద్ర, శివారెడ్డి, నరసింహారెడ్డి, నాలుగో తరగతి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమయ్య పాల్గొన్నారు.

## పలువురు కాంగ్రెస్‌లో చేరిక



రాయచోటి, సెప్టంబర్12, ప్రభాత వార్త:

అన్నమయ్య జాల్లా రాయచోటి నియోజకవర్త పరిదిలోని గొర్లముదివేడు గ్రాయంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కోడూరు నియోజకవర్గ కన్వినర్ అల్లాబకాష్ అన్నారు. మంగళవారం స్తానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకుల మాట్లాడుతూ ఈ మద్య కాలంలో కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ చెప్పిన సక్షేమ పథకాలు గురించి తెలుసుకొని ప్రజలకు మేలు జరిగే సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయన్నారు. ఏదేమైనా రాష్టంలోనూ, దేశంలోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం థద్యమని జోస్యం చెప్పారు. అల్లా బకాష్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని వారన్నారు. ప్రస్తుతం కర్ణాటక రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టి ప్రజలకు ఎంతో మేలు చేసిందన్నారు. అతాప ఎన్నికలు జరిగే సమయానికి రాష్టంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు హబీబ్, సురేందర్ రాజు, భరత్ కుమార్, మహేస్, వెంకటేశ్, ఉపేంద్రరెడ్డి శేఖర్, దొరబాబు,

## నేడు జగనన్న ఆరోగ్య సురక్ష పథకంపై అవగాహన

రామాపురం, సెప్టెంబరు 12,ప్రభాత వార్త:

మండల పరిషత్ సభా భవపంలో బుదవారం ఉదయం 11.30గంటలకు జగనన్న సురక్ష పథకం పై అవగాహన సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ హైదర్ వల్లీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, మండల శాఖ అధికారులు, గ్రామ స్థాయి, సచివాలయ అధికారులు స్పెషల్ అధికారులు, విద్య, ఆరోగ్య, ఐసిడియస్ సిబ్బంది అధికారులు హాజరు కావాలని కోరారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టండి

వీరబల్లి, సెప్టెంబరు 12, ప్రభాత వార్త:

రైతులు వర్షాభావ పరిస్థితులపను దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని మట్లి సర్పంచ్ సోమారపు.నాగార్జునాచారి రైతులను కోరారు. వీరబల్లి మండలం మట్లి పంచాయితీ రైతు బరోసా కేంద్రంలో మంగలవారం రైతులకు కరువు ఆధారిత ప్రణాళిక క్రింద 80 శాతం రాయితీపై ఉలవలు పంపిణీ చేయనున్నట్లు మట్లి పంచాయితీ సర్పంచ్ సోయారపు నాగార్జునాచారి తెలియజేశారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఆశించినంతగా వర్షపాతం లేకపోవడం అక్కడక్కడ సాగు చేసిన పంటలు వర్షం లేక ఎండి పోవడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కరువు మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలో పట్టాదారు పాస్ బుక్కు కలిగిన ప్రతి ఒక్క రైతుకు రైతు బరోసా కేంద్రంలో సబ్సీడీ ద్వారా ఉలవలు పంపిణీ చేస్తున్నామన్నారు. మట్లి గ్రామ పంచాయతీకి మెత్తం 320 బ్యాగులు వచ్చాయిని 10 కేజీల ఉలవలు బ్యాగు రూ.1080లు ఉండగా ప్రభుత్వ సబ్సీడీ ద్వారా కేవలం రూ.216 లకే అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అన్నీ కూడా రైతు బరోసా కేం ద్రంలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంమలో విలేజ్ అగ్రకల్చర్ అసిస్టెంట్ మంజూష, పి సురేష్ నాయుడు, పర్వత రెడ్డి, కణతి వెంకట్రామ, పెసలు రామయ్య తదితరకుల పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనం అభివృద్ధి నూతన కమిటీ ఎన్నిక



బద్వేలు అర్బన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

బద్వేలు పట్టణంలో ఉన్న అంబేద్కర్ భవన్ ప్రాంగణం ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని భవనం అభివృద్ధి చెందడం దళిత ప్రజా సంఘాలకు దళిత ప్రజానీకానికి ఎంతో అవసరమని అందుకు ఒక కమిటీ ఉండాలని మంగళవారం ఉదయం 10 గంటలకు ఆర్టీసీ ఎంప్లాయిస్ కార్యాలయంలో దళిత ప్రజా సంఘాల ప్రతినిధుల సమావేశం ఏపీ దళిత చైతన్యపురం రాష్ట్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షులుగా కూకట్లపల్లి మురళీ, ఉపాధ్యక్షులుగా చాట్ల సామేలు, ప్రధాన కార్యదర్శిగా సుష్మి గౌస్ పీర్, ట్రెజరర్‌గా నాగిపోగు విజయమ్మ ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా వంకెల సుబ్బరాయుడు కొత్త పి.పెంచలయ్య, ఎలకచర్ల చిన్నయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు, దళిత వవేదిక జిల్లా కన్వీనర్ ఓబన్నను ఎన్నుకున్నారు. అడ్వైజర్ కమిటీ సభ్యులు ఓవీఎస్ ప్రసాద్, ఏపీ ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ, జంపారపు భాస్కర్, డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్నయ్యను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కొండూరు లక్ష్మీనారాయణ, దళిత నాయకులు రాంబాబు, బాలయ్య, సంఘ మిత్ర కోఆర్డినేటర్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకోవాలి



దువ్వూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

ఈనెల 18వ తేదీ జరుపుకునే వినాయక చవితి పండగను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి సమస్య లేకుండా ప్రజలు జరుపుకోవాలని మండల తహసీల్దార్ రమాకుమారి అన్నారు. మంగళవారం తహసీల్దారు కార్యాలయంలో వినాయక పండగపై మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మాట్లాడుతూ వినాయక మండపాలు నిర్మించే వారు పోలీసుల అనుమతి తీసుకోవాలని, పోలీసు, విద్యుత్తు, అగ్నిమాపక శాఖాధికారుల అనుమతి ఉండాలన్నారు. ఊరేగింపు సమయంలో ఎటువంటి కార్యక్రమాలైనా నిర్వహించాలంటే ముందుగా అనుమతులుండాలని ఏ ప్రదేశంలో నిమజ్జనం చేస్తారో వాటి వివరాలు తెలపాలన్నారు. ఈ సమావేశంలో ఏఈ వీరారెడ్డి, ఆర్ఐ జాన్సన్, ఎస్సై శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షపై ఇంటింటా సర్వే

డిపిఓ ధనలక్ష్మి



మదనపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :

జగనన్న ఆరోగ్య సురక్షపై ఇంటింటా సర్వే నిర్వహించనున్నట్లు జిల్లా పంచాయితీ అధికారి ధనలక్ష్మి తెలిపారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు జగనన్న సురక్షపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ ప్రతి వాలంటీర్ పరిధిలోని ప్రతి ఇంటిని ఆరోగ్య కార్యకర్త, సిహెచ్ఓ సర్వే చేసి ఆ కుటుంబానికి అవసరమైన వైద్యాన్ని అందించడమే ఆరోగ్య సురక్ష ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలోనూ వాలంటీర్లు ఆరోగ్య సురక్షపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండల పరిధిలో రెండు బృందాలుగా క్యాంపులు నిర్వహించి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. వర్షాకాలంలో సీజనబుల్ వ్యాధులపట్ల ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ భానుప్రసాద్, డిటి బావాజాన్, బొమ్మనచెర్వు పిహెచ్‌సి వైద్యాధికారి స్వాతి, అదనపు వైద్యాధికారి మహమ్మద్‌పర్‌ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన సదస్సు

పీలేరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాలో పీలేరు బస్టాండులో 2382స్క్వేర్ యార్డు , కలికిరి బస్టాండులో గల 629 స్క్వేర్ యార్డ్సు 15 సంవత్సరాల బాడుగకు ఇచ్చుటకు ఆర్టీసీ వారు ఆమోదించినారు. ఔత్సాహిక వ్యాపారస్తులు ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆర్టీసీ వారు కోరారు. ఈ15 సంవత్సరాల అద్దె స్కీంకు సంబంధించి 15 వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు మదనపల్లె బస్టాండులో అన్నమయ్య జిల్లా ప్రజా రవాణా అధికారి పి.రాము ఆధ్వర్యంలో అవగాహన సదస్సుఏర్పాటు చేయడమైనది. కావున ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పై సదస్సుకు విచ్చేయవలసిందిగా పీలేరు డిపో మేనేజరు బండ్ల కుమార్ కోరారు.

# హనుమంతునికి విశేష పూజలు

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీమహాలక్ష్మి, గోదాదేవి సహిత శ్రీవేంకటేశ్వర అభయాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం, ఆకుపూజ, సింధూరం, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆంజనేయనగర్‌లో వెలసిన ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ఆలయ పూజారి జయసింహా మంత్రోచ్చరణల మధ్య స్వామి వారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి చేపట్టిన అలంకారం పలువురు భక్తులను ఆకట్టుకుంది. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు రామగంగిరెడ్డి, సముద్రాల పుల్లయ్య, చిన్ని శ్రీనివాసులు, గుబ్బా వెంకట సుబ్బయ్య, సాకి ఈశ్వరయ్యతో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందించారు.

# 18న వినాయక చవితి పండుగ నిర్వహించుకోవాలి

పులివెందుల రూరల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :

తదియతో కూడిన చవితి మధ్యాహ్న ప్రాప్తి ఉన్నందున ఈనెల 18న సోమవారం వినాయక చవితి పండుగ నిర్వహించుకోవాలని పంచాంగ విశ్లేషకులు రామ్‌కుమార్‌శర్మ పేర్కొన్నారు. చవితి మధ్యాహ్న ప్రాప్తి ఉన్నందున సోమవారమే వినాయక చవితి నిర్వహించుకోవాలని తెలిపారు.

# సమస్యల పరిష్కారమే వైకాపా ధ్యేయం



పులివెందుల రూరల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :

ప్రజల సమస్యల పరిష్కారమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్‌లు అన్నారు. పులివెందులలోని మిస్సమ్మ బంగళా, బయమ్మతోట సచివాలయ పరిధుల్లోని ప్రాంతాలలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం, గుంతబజార్ వీధుల్లోని ప్రతి ఇంటికి వారు వెళ్లి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని తెలిపారు. వచ్చే ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిలకు మద్దతుగా నిలవాలని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను అధికారులతో మాట్లాడి పరిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో సీఎం వ్యక్తిగత కార్యదర్శి రవిశేఖర్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు సాయిశైలజ, పుష్పవతి, పార్నపల్లె కిషోర్, ఖాదర్‌బాషా, సిద్దయ్య, మస్తాన్‌వలి, రవి, కోఆప్షన్‌సభ్యుడు చంద్రమౌళి, బలిజసంఘం అధ్యక్షుడు గురుప్రసాద్,వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# మోదీ పాలనలో దేశంలో సబ్‌కా వినాశ్

- జగన్ పాలనలో రాష్ట్రంలో మాఫియా రాజ్యం



వేంపల్లె, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :

ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశంలో సబ్‌కా వికాస్ బదులు సబ్‌కా వినాశ్ జరుగుతోందని, రాష్ట్రంలో జగన్ పాలనలో మాఫియారాజ్యం నడుస్తోందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ పాలనలో దేశం అప్పుల భారత్ అయిందని, 9ఏళ్లలో రూ.09లక్షల కోట్లు అదనపు అప్పు కేంద్రం చేసిందన్నారు. నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రభుత్వం అమ్మేస్తోందన్నారు. వంటగ్యాస్, డీజిల్, పెట్రోలు ధరలు అందుబాటులో లేవన్నారు. 14లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. మణిపూర్ మండిపోతోందని, డబుల్ ఇంజిన్, ట్రిపుల్ ఇంజిన్ అయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరుసూత్రాల కార్యక్రమాన్ని, ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందన్నారు. మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ, చెన్నకేశవ, తిరుమలశెట్టి వేమయ్య, ఉత్తన్న, బద్రి రాఘవయ్య, సత్తార్, సుబ్బరాయుడు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లెఫ్టినెంట్ కల్నల్ అభిషేక్‌రెడ్డికి మానవతా సన్మానం




చిట్వేలి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త

సిడిఎస్ ఫలితాల్లో లెఫ్టినెంట్ కల్నల్ హోదాను సాధించిన చిట్వేలి మండల మైలపల్లె నివాసి ముద్దా అభిషేక్‌రెడ్డిని, తల్లిదండ్రులు రవికుమార్‌రెడ్డి, రాధి కారెడ్డిలను చిట్వేలి మానవతాశాఖ మైలపల్లె చెన్నకేశవ ఆలయంలో ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పలువురు మానవతా సభ్యులు మాట్లాడుతూ 2 తెలుగు రాష్ట్రాల్లో సిడిఎస్‌కు ఎన్నికై లెఫ్టినెంట్ కల్నల్ హోదాను సాధించడం, ఏకైక వ్యక్తిగా నిలవడం అతని కుటుంబానికే కాక చిట్వేలి మండలానికే గర్వ కారణమన్నారు. అతనికి అపూర్వ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు సాయిరాం, గౌరవ సలహాదారులు, ఉపసర్పంచ్ ఉమా మహేశ్వర్‌రెడ్డి, అడ్వైజర్ బోర్డు సభ్యులు తిరుమల విశ్వనాథం, దొడ్లవాగు శ్రీనివాసులు, రంగారెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్రమణ్యంరెడ్డి, కంచర్ల సుధీర్‌రెడ్డి, హరిప్రసాద్, పిక్కిలి బాబు, పృధ్వీ, మైలపల్లె గ్రామ పెద్దలు పిచ్చిరెడ్డి దామోదర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో అర్హులకు సంక్షేమ పథకాలు

- గడప గడపలో ఎమ్మెల్యే డా.సుధా



బద్వేలు అర్బన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని ఎమ్మెల్యే డా.సుధా, మున్సిపల్ ఛైర్మన్ వాకమల్ల రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు విద్యానగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే డా.సుధా మాట్లాడుతూ వైసీపీ పాలనలో కుల మతం చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమన్నారు. మున్సిపాలిటీ పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.130 కోట్ల ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజాయాదవ్, మున్సిపల్‌కన్వీనర్ ఎద్దారెడ్డి, వైస్‌ఛైర్మన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, డిష్ ప్రతాప్, ఎలగాల సంటెయ్య, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, సత్యనారాయణ, నాగం సుబ్బారెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయిస్ సింగమల వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, జయరాం యాదవ్, పలువురు వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎపిసివోఎస్ ఎగ్జిక్యూటివ్‌గా డాక్టర్ కళ్యాణ చక్రవర్తి

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 11ప్రభాతవార్త:

ఎపిసివోఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా డాక్టర్ కళ్యాణ చక్రవర్తి నియమితులయ్యారు. ఈయన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చేసిన సేవలను గుర్తించి పార్టీ అధిష్ఠానం ఈ పదవిని ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ ఈ పదవి తనకు వచ్చిందనందుకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవికి శక్తివంచన లేకుండా కృషి చేసి పనిచేస్తానన్నారు.

# సేవలకు గుర్తింపు

- ఏపీ ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా అంబవరం భాస్కర్‌రెడ్డి



బద్వేలు అర్బన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:

వైఎస్ఆర్‌సీపీలో లయన్ భాస్కర్‌రెడ్డి అంబవరం బెంగళూరు ఐటీ వింగ్‌లో కీలకపాత్ర వహించి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ మంచి సేవలు అందించిన లయన్ భాస్కర్‌రెడ్డికి ఏపీ ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్(ఏపీసీఓఎస్) ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా మంగళవారం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం అంబవరం భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తాము పార్టీలో చేసిన సేవలను గుర్తించి తమకు ఏపీ ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా నియమించడం తమకు ఎంతో సంతోషకరమన్నారు. తమకు ఈ పదవి రావడం పార్టీలో మరెంతో బాధ్యత పెంచిందన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తనకు ఈ అవకాశం కల్పించిన పలువురు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. బెంగళూరు ఐటీ వింగ్‌లో కీలకపాత్ర వహించిన లయన్ అంబవరం భాస్కర్‌రెడ్డికి మంగళవారం ఎన్ఐసీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా.సుధా, అడా ఛైర్మన్ గురుమోహన్, మున్సిపల్ ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ సాయికృష్ణ, గోపాలస్వామి, వైసీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ రమణారెడ్డితో పాటు పలువురు నాయకులు భాస్కర్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు జిసిటిఏ వారి ఆధ్వర్యంలో ఘన సన్మానం



వైవియూ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :

ప్రభుత్వ పురుషుల కళాశాలలో పనిచేస్తున్నటువంటి డాక్టర్ పి.రవిశేఖర్ మరియు డాక్టర్ బి.రామచంద్ర రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికవ్వడం పట్ల జిసిటిఏ జిల్లా అధ్యక్షులు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి సన్మాన సభలో జిసిటిఏ ప్రాథమిక సభ్యులు మరియు వివిధ స్థాయిల్లో పనిచేసినటువంటి జిసిటిఏ అధ్యక్షులు అందరూ కూడా పాల్గొని అభినందించారు. అలాగే మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాష కూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి సన్మాన గ్రహీతలకు అభినందనలు, తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా GCTA ప్రెసిడెంట్ శశికాంత్ రెడ్డి,మహిళా కార్యదర్శి విజయలక్ష్మి రామకృష్ణ రమేష్ రామకృష్ణ సావిత్రి అనిత ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. కళాశాలలో పని చేసినటువంటి ఇద్దరు అధ్యాపకులు కూడా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎన్నిక కావడం పట్ల ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ సంతోషాన్ని తెలియజేశారు.

# వినాయకున్ని విగ్రహాలు ఏర్పాటు అనుమతి తప్పనిసరి

చిట్వేలి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త



వినాయక చవితి సందర్భంగా వినాయకునికి విగ్రహాలు ఏర్పాటుకు పోలీసు, విద్యుత్తుశాఖవారి నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలని స్థానిక ఎస్ఐ సుభాష్‌చంద్రబోస్ మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రతిమ ఏర్పాటు చేసే స్థలం, నిమజ్జనం చేసేచోటు, నిమజ్జనానికి ఉపయోగించే వాహనం, నడిపే వ్యక్తిపేరు, డ్రైవింగ్ లైసెన్సు వివరాలు, సంబంధిత నిర్వాహకులకు వివరాలు ముందుగా రాతపూర్వకంగా తెలపాలని సూచించారు. విగ్రహాలు ఏర్పాటు చేసే దగ్గర భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. రోడ్లకు అడ్డంగా విగ్రహాలు ఏర్పాటు లేకుండా ఉండాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకే మైకుల నిర్వహణకు అనుమతి ఉందని, పెద్ద శబ్దాలతో కూడిన డిజె సాంగ్స్ నిశిద్ధమని తెలిపారు. నిమజ్జన ప్రాంతానికి చిన్నపిల్లలు వెళ్లకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# చాపకింద నీరులా మెడికల్ మాఫియా

పీలేరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:

చాపకింద నీరులా మెడికల్ మాఫియా తక్కువ ధరలకే నకిలీ మందులు విక్రయిస్తున్నట్లు విజయవాడలో బయటపడినట్లు సమాచారం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి తరహాలోనే నకిలీ మందులు విక్రయిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. కావున సంబంధిత అధికారులు జిల్లా వ్యాప్తంగా విస్తత తనిఖీలు చేపట్టాలని ఏఐవైఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీలేరు వెంకటేష్, జక్కల వెంకటేష్‌లు డిమాండు చేశారు.

# నేడు డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

వేంపల్లె, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :

వేంపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు తెలిపారు. అర్హులైన విద్యార్థులకు జీవనోపాధి కల్పించాలనే లక్ష్యంతో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని వివరించారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్‌తో పాటు పాలిటెక్నిక్, ఐటీఐ, వృత్తి విద్యాకోర్సుల్లో ఉత్తీర్ణత పొందిన వారు ప్రముఖ జాతీయ సంస్థ డిక్సన్ కంపెనీ ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని కల్పించిందన్నారు. అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# శాంతియుతంగా వినాయకచవితి పండుగను పురష్కరించుకోవాలి




రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలో ఉన్న ప్రతిఒక్కరు అన్నివర్గాలకు చెందిన ప్రజలు వినాయకచవితిని ఘనంగా శాంతియుతంగా జరుపుకోవాలని వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామస్థులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సిఐ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ విగ్రహాలు పెట్టే ప్రతిఒక్కరు తప్పక పోలీసు నిబంధనలతో అనుమతి పొందాలని అన్నారు. ఎవరైనా పరిధి దాటి ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని సిఐ మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తోట శివసాయి, ఎఇ కామేశ్వర్‌రావు, విద్యుత్తు అధికారి, పంచాయతిరాజ్ డిఇ బాలనరసింహులు, మైనార్టీ నాయకులు వైఎస్ కరిముల్లా, అన్వర్‌బాషా, ఎస్ఎ సలాం, కోడూరు మస్తాన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సద్గురు రామానందస్వామి శివైక్యం

నేడు గండి కైలాస ఆశ్రమం నందు అంతిమ సంస్కారం

స్వామివారికి నివాళులర్పించిన భక్తజనం : కన్నీమున్నీరైన శిష్యబృందం

కడప అర్బన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:



తన భక్తి ప్రవచనాలతో వేలాది మందిని భక్తులుగా, శిష్యులుగా చేసుకున్న యోగీశ్వరులు శ్రీ సద్గురు రామానంద స్వామి మంగళవారం కడపలో శివైక్యం చెందారు.సద్గురు రామానంద స్వామి శివైక్యం చెందారన్న సమాచారం తెలియడంతో వైఎస్ఆర్ జిల్లా, అన్నమయ్య జిల్లాల నుంచి పెద్ద ఎత్తున స్వామి వారి భక్తులు, శిష్యులు తరలివచ్చి పూలమాలలు వేసి స్వామివారికి నివాళులర్పించారు. భక్తాదులు కన్నీరు మున్నీరుగా విలపించారు.కడప నుండి గండి క్షేత్రంలోని కైలాస ఆశ్రమం వరకు మంగళవారం సాయంత్రం స్వామివారి అంతిమయాత్ర కొనసాగింది. బుధవారం ఉదయం 12 గంటలకు గండిలోని కైలాస ఆశ్రమంలో స్వామివారి అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు శిష్య బృందం తెలిపింది.శ్రీ సద్గురు రామానంద స్వామి ఆధ్యాత్మికవేత్తగా, యోగి పుంగవులుగా, నిష్ఠాగరిష్టుడిగా ఖ్యాతి గాంచారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో స్వామివారికి పెద్ద ఎత్తున భక్తాదులు ఉన్నారు. గండి క్షేత్రానికి విచ్చేసే భక్తజనం కైలాస ఆశ్రమాన్ని సందర్శించి రామానంద స్వామి ఆశీస్సులను తీసుకునేవారు. తన భక్తి ప్రవచనాలతో స్వామివారు విశేష గుర్తింపుపొందారు.. ఆయనకు ఎందరో పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, వైద్యులు, ప్రముఖులు శిష్యులుగా ఉన్నారు. స్వామివారు ఏది చెప్తే అది శిష్యగణం ఆచరించేవారు. నిత్యం భగవాన్నామస్మరణలో స్వామి వారు గడిపేవారు. జిల్లాలోని గండిక్షేత్రంలో ప్రత్యేకంగా కైలాస ఆశ్రమాన్ని నడిపేవారు. ఎందరినో ఆయన అక్కున చేర్చుకుని ఆదరించారు. అంతేకాకుండా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు, భక్తాధులకు నిత్యాన్నదానం కూడా స్వామివారు జరిపించేవారు. స్వామివారి శివైక్యం పట్ల భక్తాదులు తీవ్ర కన్నీటి పర్యంతమయ్యారు. బుధవారం జరిగే అంతిమ సంస్కార కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తాదులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి ప్రియ భక్తులు ఎస్.ఆర్.ఎస్ డయాగ్నొస్టిక్ సెంటర్ ఛైర్మన్, ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ పి.వంశీకృష్ణ, కందుల గ్రూపు సంస్థల అధినేత కందుల చంద్ర ఓబుల్ రెడ్డి(కందుల నాని), నాగార్జున విద్యాసంస్థల అధినేత బైరెడ్డి రామకృష్ణారెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ కమలాకర్, డాక్టర్ సిద్దు, శ్రీ గాయత్రి నేత్రాలయ డైరెక్టర్ డా.టి.శశి బిందు, ఎం.ఓబన్న, ప్రేమ్ కుమార్, పూజారులు,పెద్ద ఎత్తున మహిళ భక్తులు, స్వామివారి శిష్యులు పాల్గొన్నారు

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

జాయింట్ కమిషనర్ నాగలక్ష్మీ

రాయచోటి, సెప్టెంబర్12,ప్రభాత వార్త:



ప్రస్తుత సమాజంలో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ కమీషనర్ నాగలక్ష్మీ పిలుపు నిచ్చారు. ఈ సందర్భం గా రాయచోటి ఇంజనీరింగ్ కలశాశాలలో మంగళవారం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యన్‌యస్‌యస్ విభాగం విధ్యార్థుల కోసం అవగా హన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార క్రమానికి ముఖ్య అథిదిగా రాయచోటి పరిధి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ కమిషనర్ నాగ లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మట్లా డుతూ యువత మత్తు పదా ర్థాలు సేవించడం వలన అనారోగ్యానికి గురై బరువు తగ్గడం, ఆందోళనకు గురికావడం, ఏకాగ్రత కోల్పోవడం, ఆకలి మందగించడం వంటి దుష్ప్రబావాలకు గురి అవుతారని వివరించారు. మత్తు పదార్థాలకు బానిసై కేంద్ర నాడీ మండల వ్యవస్థ అదుపుతప్పి అనారోగ్యానికి గురై క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు బలవుతారని వివరించారు. అనంతరం శ్రీసాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డాక్టర్ యం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వలన రోడ్డు ప్రమాదాలు, క్షణికా వేశంలో తీసుకునే ప్రమాదకర నిర్ణయాలు వంటి వాటి వలన యువత భవిష్యత్ ప్రమాదకరగా మారుతుందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాల వినియోగ వల్ల మత్తులో జీవితం చిత్తు అవుతుందని డ్రగ్స్‌సేవిం చడం వలన నేరాలకు పాల్పడడం, స్నేహితులు, బాంధవ్యాలను, మరచి కుంగి పోయి ఆత్మహత్యలకు దారి తీస్తుందని వివరించారు. మత్తు పదార్థాల వినియోగ రహిత వలన దుష్ప్రవాలను ప్రజల్లోనికి తీసుకెళ్ళి వారిలో చైతన్యం తీసుకు రావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమములో స్పెషల్ ఎన్సోర్స్ మెంట్ సూనరిం డెండెంట్ శ్రీనివాస్, అసిస్టెంట్ సూపరెండెంట్ రవి,ధీరజ్ రెడ్డి, ప్రిన్సిపాల్ బాలాజీ, వివిధ విభాగాదిపతులు, కరుణాకర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# పండుగలు శాంతియుగంగా నిర్వహించుకోవాలి



పులివెందుల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :

పండుగలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని పులివెందుల అర్బన్ సీఐ రాజు తెలిపారు. పులివెందులలోని పోలీసుస్టేషన్ ఆవరణలో మంగళవారం మతపెద్దలతో ఆయన సమావేశమై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగ, ఊరేగింపు సమయంలో కుల, మతాలకు, విభేదాలకు అతీతంగా సమిష్టిగా విజయవంతంగా జరుపుకోవాలని చెప్పారు. ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు చంద్రశేఖర్, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు సుద్దగుంతల్లో సిమెంట్ రోడ్డు పనులకు భూమిపూజ చేసిన పోలా



రాజంపేట అర్బన్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం సుద్దగుంతల్లో దశాబ్దాలుగా లోతట్టు ప్రాంతంలో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఎట్టకేలకు సిమెంట్‌రోడ్డు ఏర్పాటుకు మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి భూమి పూజ చేశారు. 10 లక్షల రూపాయల వ్యయంతో 210 మీటర్లు సిమెంట్ రోడ్డు వేసేందుకు నిర్ణయించారు. ఈ మేరకు టెండర్లు పూర్తయి పనులు ప్రారంభించారు. భవిష్యత్తులో సుద్దగుంతల్లో ముంపు సమస్య లేకుండా చేయడంలో భాగంగా ఈ పనులను పాలకవర్గం చేపట్టింది. మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి చొరవతో కాంట్రాక్టర్ బిల్లా నరేష్ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్‌రెడ్డి, డిఇ ఈశ్వర్‌రెడ్డి, ఎఇ మల్లేశు, కౌన్సిలర్‌లు సూరి, విజయలక్ష్మి, న్యామతుల్లా, మను బోలు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.